

ఆశల అంతస్తులు

కోరుకొండ సత్యానంద్

జాబిల్లి తన వెన్నెల కిరణాల సోయగాలను అవనిమీద కురిపిస్తోంది.

ఆ గదిలో ఖరీదైన, అందమైన డబుల్‌కాట్ చుట్టూ అందంగా, ఆకర్షణీయంగా నేర్పుగా, ఓర్పుతో అలిన మల్లెల మాలలు తమ అసాధారణ సువాసనలను గుభాళిస్తున్నాయి. గదిలో ట్యూబ్ లైట్ల కాంతి కిటికీలోనుండి వస్తున్న చంద్రుని ప్రకృతి సిద్ధమైన తెల్లని పాలమీగడ లాంటి కాంతితో పోటీ పడుతోంది. ఖరీదైన ఆ గదిలో అన్నివైపులా ఫోమ్ సోఫాలు, నేలంతా ఆక్రమించి ఖరీదైన ఎర్రని కార్పెట్లు, వేస్టీజియల్ ఆర్గాన్స్‌లా తమ అవసరం లేకపోయినా మిణుకుమంటున్న డిమ్ లాంప్స్... ఇంకా ఖరీదైన అలంకరణతో ఉందా గది.

ఆ డబుల్‌కాట్ మీద ఓ యువకుడు చిరుమందహాసవదనంతో, మెరిసే కళ్ళతో, ఖరీదైన తెల్లని బట్టలతో కూర్చొని వచ్చే అతి సుందర అతివకోసం, తన జీవిత కాలంలోని అనంతకోటి క్షణాలలో అతి జాగ్రత్తగా తన గుండెలో దాచుకొని, మనస్సులో ఇముడ్చుకొని, మెదడులో పొందుపరచుకోవలసిన అతి విలువైన సుందర క్షణాలకోసం ఎదురు చూస్తున్నాడు.

అంతలో అరమోడ్పు కన్నులతో ఓ ఇంతి తలుపు చాటున నిలుచొని, వరుని వైపు అలవోకగా చూసింది.

వరుడు ఆమె చూపుకు మురిసి, ముసిగా నవ్వుకొని మెరిసే కళ్ళతో చిలిపిగా చూసి తన విశాలమైన అరచేతులతో గుండ్రటి భుజాల్ని పట్టుకొని, లాలనగా దరికి చేర్చుకొని నెమ్మదిగా, జాగ్రత్తగా నడిపించుకొని మంచం దగ్గరకు తీసుకెళ్ళాడు.

అతని చేతుల్లో ఆ అతివ మొగ్గలా ముడుచుకుపోయింది సిగ్గుతో!

వరుడు లైటార్పి ఏదో చిలిపిపని చేసాడు. వధువు అరమోడ్పు కన్నులను ప్రేమగా మూసుకుంది.

డిమ్ లైట్ల వెలుగులో ఆ నూతన వధూవరుల నీలి నీడలను, జాడలను చూస్తూ మురిసిపోతోంది పద్మ.

* * *

ఆమె గుండెలు ఎగిసి పడుతున్నాయి... ఆ నీడల్ని, జాడల్ని చూసి పరవశించిపోయి, తన కలల కడలి కెరటాల అనుభూతుల్లో మునిగి తేలుతున్న పద్మ భుజం మీద ఎవరిదో చేయిపడిన మరుక్షణంలో ఇహంలోకి వచ్చింది. తన కలలో సినిమా సెట్టులాంటి ఆ శోభనపు గది కరిగిపోయింది... సామాన్యమైన అలంకరణతో ఉన్న నిజమైన శోభనపుగది సాక్షాత్కరించింది పద్మకు...

ఎదురుగా సూర్యం ... నవ్వుతున్నాడు పద్మంలాంటి తన భార్య పద్మను చూసి... అతనికి అంతగా అందం లేదు... అంత ఐశ్వర్యం లేదు... అతన్ని చూడగానే ఆ విషయం జ్ఞాపకం వచ్చింది పద్మకు...

కల కరిగి పోయిందని అప్పుడే తెలుసుకున్న పద్మ కొంచెం దూరంగా జరిగింది...

అతనికి అందం లేకపోయినా అభిమానం, ఆప్యాయత, అనురాగం, సంస్కారం ఉన్నాయని పద్మ గుర్తించ లేక పోయింది... అందుకే దూరంగా జరిగింది పులిని చూసిన లేడిలా, వెలుగును చూసిన చీకటిలా!

పాపం... సూర్యం అదంతా సిగ్గను కున్నాడు... పద్మ పరిమళించే మల్లెమొగ్గను కున్నాడు... కానీ అతనికేం తెలుసు? ఆమె ధనం కోసం తాపత్రయపడే పేదరికపు వలలో చిక్కుకున్న కన్నె పులి పిల్లయని!

అక్కునకు చేర్చుకున్నాడు... తన గుండెలకదుముకున్నాడు ప్రేమగా! కానీ... పద్మ ముఖం చిట్లించుకుంది... మనస్సులో తిట్టుకుంది అసహ్యంగా!

పద్మ సూర్యంలోని గుణగణాలు గ్రహించలేక పోయినట్లే ఆమెలోని అసహ్యాన్ని, అంతర్యాన్నీ గమనించలేకపోయాడు సూర్యం!

కొంత సేపటికి ఆ గదిలో లైటారిపోయింది...

* * *

ఉద్యోగ రీత్యా వేరే కాపురం పెట్టారు పద్మ, సూర్యంలు...

వాళ్ళ ఇల్లు కమ్మరిల్లు కాదు గానీ, ముచ్చటైన బొమ్మరిల్లు...

పద్మ తనవైపు మెచ్చుకోలుగా చూస్తుందనుకున్నాడు సూర్యం — గాలిలో లేని, అంతస్తులేని తన అంతస్తును చూసి...

కానీ పద్మ గాలిలో ఊహలమేడలల్లింది... నీటిలో కథలూహించింది...

గాలి విజృంభించింది... తద్వారా నీటిలో అలలు రేగాయి... దాంతో తనల్లుకున్న మేడలు కూలిపోయాయి, కథలు చెరిగిపోయాయి అనుకుంది...

పాపం పద్మకేం తెలుసు? గాలిలో మేడలు నిలువవని, నీటి మీది రాతలు చెరిగిపోతాయని...!

సూర్యం హాస్యానికి చక్కిలిగింతలు పెట్టాడు...

నీకేమైనా వికారం పుట్టిందా? అన్నట్టు చూసింది...

అదేదో శ్రీకృష్ణుడు మీద సత్యభామ విసిరిన అలక ఓరచూపు అనుకున్నాడు...

అన్నం వదిలేసాడు... తన ఎంగిలిని అమృతంగా భావించి పద్మ పట్టించేస్తుందని ... పద్మ తినలేదు... తన ఎదురుగా తినడం సిగ్గనుకొని, తర్వాత తింటుందిలే అనుకొని బయటకు నడిచాడు...

పాపం ... సూర్యానికేం తెలుసు...? తనని దేంతో అయితే పోలుస్తుందో పద్మ, అదే కుక్క తను వదిలేసిన అన్నం తిన్నదని...!

ఏదో ఆలోచిస్తూ కిటికీ దగ్గర కూర్చున్న పద్మకు... ఎదురుగా ఓ అందమైన మేడ కన్పిస్తోంది...

ఆ మేడను తను రోజూ చూస్తుంది... ఎంత పెద్ద మేడ!? ఎంత అందంగా ఉంటుంది ...!?

రోజూ ఎప్పుడో ఒకప్పుడు ఆ కిటికీలోంచి ఒకామె కన్పిస్తుంది...

ఆమె ఎప్పుడూ తన వైపు చూడదు... ఎలా చూస్తుంది? తనామెఉన్నంత ఎత్తులో ఉంటే కదా!?

ఎంత బాగుంటుందావిడ!? ఎంత వంచి బట్టలు కడుతుంది...? అంత పెద్ద మేడలో మహారాణిలా... ఓహ్! జీవితమంటే ఆవిడదే కదా!

అంత పెద్ద మేడ నాకూ ఉంటే!?

నేనూ...అలాగే...ఆమెలానే! అందంగా, ఆనందంగా, సుఖంగా, ఏ దిగులూ లేకుండా జీవితాన్ని దివ్య వరంలా అనుభవించొచ్చు...

ఆవిడ పేరు రేఖని..., మేడ లోపలకు వెళ్ళి చూస్తే స్వర్గంలా ఉంటుందని ... ఇంకా ఏవేవో చెప్తుంది పనిమనిషి సుబ్బమ్మ ...

ఆటల వలన "చక్కెర" తగ్గుదల

తమ ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసుకోదల్చిన చక్కెరవ్యాధి రోగులు ఆహార నియమాలను పాటిస్తూ రోజూ కొంతసేపు ఆటల్లో పాల్గొనాలని పశ్చిమజర్మనీ లోని సార్‌బ్రూకెన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ప్రొఫెసరు శ్రీ విల్‌ఫ్రెడ్ తెలియచేశారు. ఆటల వలన చక్కెర రోగుల సాధారణ ఆరోగ్యం అభివృద్ధి చెందటమే కాకుండా ఇన్సులిన్ పై ఆధారపడటం తగ్గుతుంది. ఆటలాడడంవలన అడ్రినలిన్ ఎక్కువగా వుత్పత్తి అవుతుంది. అంతేగాక ఎక్కువ 'బ్లడ్‌సుగర్' రక్తకణాలచేత మార్చబడుతుంది. అందువలన బ్లడ్‌సుగర్ తగ్గుతుంది. అడ్రినలిన్ ఎక్కువగా వుత్పత్తి అవడం వలన యిన్సులిన్ మోతాదు తగ్గించవచ్చు. ఆటల వలన చక్కెర వ్యాధి పూర్తిగా తగ్గకపోవచ్చు. కానీ, పై సత్ఫలితాలను మాత్రం యివ్వగలదు. ఈత, ఎక్కువదూరం పరుగెత్తడం, సైకిలు తొక్కడం వీరికి అత్యుత్తమమైనవి.

అలా చెప్తున్నప్పుడు... పద్మ తన ఊహల లోకానికి వెళ్ళిపోతుంటుంది.

* * *

పుల్లవిరుపు మాటలు, సూర్యాన్ని లెక్కచేయని చేష్టలు మొదలయ్యాయి పద్మలో. పాపం పద్మకేం తెలుసు? పుల్లవిరుపుమాటలు తన సంసారాన్ని విరిచేస్తాయని! కానీ, సూర్యానికి తెలుసు. అందుకే అలా జరగకుండా చూశాడు తన ఓర్పుతో... భార్యమీద ప్రేమతో!

మధ్యాహ్నం భోజనం చేసి ఆఫీసుకి వెళ్ళిపోయాడు గుమాస్తా సూర్యం.

కాస్త రిలీఫ్ చిక్కింది పద్మకు, తన కలలలోని నీలినీలి నీడలు, ఒళ్ళు జల్లుమనిపించే జాడలు చూసేందుకు.

సూర్యం ఇంట్లో ఉన్నప్పుడల్లా ఒకటే మాటలు, ఊసులు. చిన్న పిల్లాడిలా చదువులేని కుసంస్కారిలా. పాపం పద్మకు తెలీదు. సూర్యం మాటలు అభిమానపు మాటలని, చదువులేని వారికి కూడా సంస్కారం ఉంటుందని.

గడియారం మూడు గంటలు కొట్టింది.

పద్మ కలల విహారానికి అంతరాయం కలిగింది.

కిటికీలోంచి బయటకు చూసింది పద్మ.

అద్దాలమేడ... అందమైన మేడ.. పద్మ చెవుల్లో సుబ్బమ్మ మాటలు గింగుర్లు పెడుతున్నాయి. మనసు ఆ మేడవైపుకు మళ్ళింది.

స్వర్గంలాటి ఆ మేడను చూడాలన్పించింది.

బలమైన ఆ కోరిక పద్మను ఆ మేడ వైపు నడిపించింది.

పద్మ బయటనున్న కాలింగ్‌బెల్ నొక్కింది.

గోడలు పాలరాతిలా సాఫుగా, శుభ్రంగా, చల్లగా, తెల్లగా ఉన్నాయి.

కొన్నిక్షణాల్లో తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా అజంతా శిల్పంలాంటి మనిషి. కళ్ళు జిగేల్ మన్నాయి పద్మకు. ముక్కుపుటా లదిరేలా గుప్పున సెంటు వాసన తగిలింది.

"రండి" అని ఆమెలోపలకు దారితీసింది.

ఆమె వెంట పద్మకూడా దారితీసింది.

సుబ్బమ్మ 'సొర్గం నాగుంటాదమ్మా!' అన్న మాట జ్ఞాపకం వచ్చి "స్వర్గంలాగ ఏమిటి, స్వర్గమే" అనుకుంది...

నేలంతా కార్పెట్లు, సోఫా సెట్లు, రేడియోగ్రాం, ఇల్లంతా అందమైన

అందమైన మెరిసే తెల్లని
పళ్ళకోసం ఎల్లప్పుడు
శీఫ్లెక్స్
క్లీనింగ్ టూత్ పౌడరు
వాడండి
జనత గ్లూకోస్
బాపట్లణపల్లి-522437

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము చాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స లేదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

రూపానికి రూపం-గుణానికి గుణం!

ఫిలిప్స్
వేలియంట్ 4 బ్యాండ్లు
• ఫుల్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్
• సైడ్ కంట్రోల్స్
• క్రోమ్ పుష్ బటను
• సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు
రూ. 615
*సిఫారసు చేయబడిన ధర,
ఎక్సైజ్ డ్యూటీతో సహా. స్థానిక పన్నులు అదనం
ఆడియోవిజన్, ప్రకాశంరోడ్, విజయవాడ—2. ఫోన్ నెం. 76369

SWATHI


వినూత్న సాంప్రదాయానికి నాంది
స్వాతి
* సర్వోన్నతమైన నాణ్యత
* సర్వోన్నతమైన పనితనం
* సర్వోన్నతమైన సుందర రూపం
దేశంలో 7 సం.ల గ్యారంటీతో లభించే
ఒకే ఒక కుట్టుమిషన్
మీ ఇంటికే అలంకారం.
SWATHI
సుదృఢమైన నిర్మాణానికి ప్రతీక

ఆశల అంతస్తులు

కర్టెన్లు వెంటిలేటర్లుందు అందమైన రంగుటద్దాలు, ఓ మూలపుస్తకాల అందంగా అమర్చబడ్డ బుక్ కేస్... ఇంకా తనకు పేరే తెలియని ఎన్నో వస్తువులున్నాయి...

అవన్నీ చూసిన పద్మకు చెమటలు పట్టేసాయి...

రేఖ ఎయిర్ కూలర్ ఆన్ చేసింది... చల్లని గాలి పద్మ చెక్కిళ్ళను తాకింది... ఒక్కసారి ఒళ్ళంతా పులకరించింది... తన ఊహల భవనం కనిపించింది ...

"ఆఁ... మీ వారేం చేస్తున్నారు... ?" అని అడిగిందామె...

పద్మ గుండె గతుక్కుమంది... ఏం చెప్తుంది? తలెత్తుకొని దర్జాగా చెప్పడానికి తన భర్త ఏమైనా పెద ఆఫీసరా? కానీ... చెప్పక తప్పలేదు...

"పోర్టులో పనిచేస్తున్నారు..."

"పోర్టులో అంటే... ఏం చేస్తున్నారు... ?"

"... ఎల్.డి.సీ..." జవాబులో పద్మ పీలైన 'షే'ని స్పష్టంగా గుర్తించిందామె...

"ఓహో అలానా? మా వారు పోర్టులో పెద్ద ఆఫీసర్! మూడు వేల చిల్లరజీతం... అతని కింద చాలా మంది ఎల్.డి.సీలు పనిచేస్తారు..." అంది.

ఆ మాటలో గొప్ప పొంగి ఉంది... ఆమె పలికే ప్రతి పలుకులో గర్వం తొంగి చూస్తుంది... పద్మకు తల తీసుకెళ్ళి రైలు పట్టాల కింద పెట్టేయాలనిపించింది ఆక్షణంలో!

ఆమె దగ్గర తానొక పూచిక పుల్లలా ఊహించుకుంది...

ఆమె ఇల్లంతా చూపించింది... ఒక గదిని మించింది మరొకటి... రేఖ గర్వంగా చూసిందొకసారి పద్మవైపు, ఇల్లంతా ఓసారి చూపించి... ఆ చూపు నుండి తప్పించుకోడానికి శతవిధాల పయత్నించింది పద్మ...

వాళ్ళ కుక్ కాఫీ తెచ్చి అందించాడు పద్మకు, రేఖకు...

ఆ గదిలో తను చూసిన రేఖ బట్టలే కప్పిస్తున్నాయి పద్మకు... తనివ్వాడు కట్టుకున్న చీర తనకున్న చీరలన్నింటి కంటె విలువైనది... ఆ చీర రేఖ ఇంటి దగ్గర

కట్టుకున్న చీర దగ్గర వెళ్ళిపోతోంది...

'కాఫీ తాగండి...'' అన్న రేఖ మాటతో ఈ లోకంలోకి వచ్చింది పద్మ...

పద్మ తాగడం మొదలు పెట్టింది...

రేఖ మాట్లాడుతోంది...

''నాకు బ్లాక్ కాఫీ అంటే ఇష్టముండదు. నేనెప్పుడూ బోర్నవిటా, బూస్ట్, వివా, హార్లిక్స్ ఇలాంటివే త్రాగుతాను ఎవరైనా మీలాంటి అతిధులొచ్చినప్పుడే కాఫీ చేయిస్తాను. మాకయ్యే ఈ కాఫీల ఖర్చు ఒక ఎల్డీసీ జీతం అంత ఔతుంది. ఏం చేస్తాం. అయ్యే ఖర్చును ఆపగలమా? చాలా మంది లోక్లాస్ పీపుల్ వెధవలు అణాపరక టీలు త్రాగుతారు ఆ మాట వింటేనే నాకు డోకు వస్తుందండీ!'' ముఖం వెగటుగా పెట్టి అందామె.

ఇచ్చిన కాఫీ ముఖాన కొట్టినట్టయ్యింది. తను రోజూ టీయే త్రాగుతుంది. తన మొగుడు ఆ టీపొడి తీసుకు వచ్చేందుకే పెద్ద యిదిగా మాట్లాడుతాడు —అనుకుంది పద్మ.

మరికొంతసేపు అలాగే ఆమె చెప్తున్న మాటలు వింటూ కూర్చుంది పద్మ.

ఆమె మాట్లాడే ప్రతి మాటా బల్లెల్లా గుచ్చుకుంటున్నాయి.

గుండెనుపిండి రక్తం త్రాగినంత బాధను కల్గిస్తున్నాయి.

రేఖ పలికే ప్రతి పదంలో ధన మదం, గర్వం, ఎదుటి వారిపై చులకన భావన పొంగి పొరలుతున్నాయి. ఇక్కడి కెందుకొచ్చానా? అనుకుంది పద్మ.

కన్నీళ్ళ పర్యంతం అయ్యింది. ''వెళ్ళొస్తానండి'' అని చెప్పి లేచింది పద్మ.

''అలాగే! కొంచెం గేటు తలుపు వేసి వెళ్ళిపోండి'' అని చెప్పి ఏదో పుస్తకం పట్టుకుంది రేఖ.

ఇంటికెళ్ళి సూర్యం కొన్న మామూలు పట్టెమంచం మీద వాలిపోయింది. ఆమె చూపు శూన్యంలోకి... ఆ శూన్యంలో ఆ మేడ...

ఎంత బాగుందా మేడ? ఆమె కూడా చాలా అందంగా ఉంది. కానీ ఆమె మాటలు? మనస్సులోకి సూటిగా దూసుకు పోయాయి. ఎదుటి మనిషిని కుక్కకన్నా హీనంగా చూసి మాటాడటమా? మరీ అంత గర్వమా? ఎప్పుడైనా అంటే తనే ఒకర్ని అంది గానీ, తననెవ్వరూ ఇంతలా అవమానించలేదు.

అది తన తప్పా? ఆడదానివిలువ పెరిగేదీ, ఆడది సుఖపడేదీ అది కట్టుకున్న భర్త మీద ఆధారపడి ఉంటుంది. ఆ భర్తే ఎందుకూ కొరగాని హీనుడైతే... ఆ ఆడదాని జీవితం ఏముంది? పట్టె నరకం.

ఆ నరకం నా జీవితాన్ని పెనవేసుకుంది. విడిపించుకోలేని బంధమై కూర్చుంది... పద్మలో ఆ బాధ గుండెను నలిపేస్తోంది...

ఆమె మాటలు గుర్తొచ్చినప్పుడల్లా పద్మకు సూర్యం మీద కోపం ముంచుకొస్తోంది. 'ఎంత అసమర్థుడు తన భర్త?' అనుకుంటుంది.

పాపం పద్మకు తెలీదు ... సూర్యం ఎంత ఓర్పుగలవాడో!

అంతలో సూర్యం వచ్చాడు ... భార్య కోసం చుట్టూ వెతికాడు ... మంచం మీద బోర్లా పడుకొని ఉంది పద్మ ... తన ఉనికిని గుర్తించ లేదనుకొని ఆమె ప్రక్కనకూర్చొని లాలనగా తనవైపు తిప్పుకున్నాడు. ఆమె ముఖం చూసి ఆశ్చర్యపోయాడు.

ఆమె ముఖమంతా చెమటతో తడిసి కళ్ళు బాగా ఎర్రబడి ఉన్నాయి

చెంపల మీద కన్నీటి చారలు...ముఖంలో విషాద ఛాయలు...

''పద్మా! ఏమయ్యింది? ఏందుకేడుస్తున్నావ్?... చెప్పు'' ఆతృతగా అడిగాడు.

అతనలా అడుగుతుంటే పద్మకు కోపం పెను తుఫానయ్యింది...''మీ అసమర్థత చూసి ఏడవకపోతే నవ్వమంటారా?'' విచక్షణ లేకుండా తీక్షణంగా అంది.

ఆ మాటకు షాక్ తిన్నట్టయ్యింది సూర్యానికి...

''ఏమిటి పద్మా! నువ్వేం మాట్లాడుతున్నావ్? ఎందుకలా అంటున్నావ్.. నాకేం అర్థంకావడంలేదు...'' అన్నాడు

''అయ్యోపాపం ఎందుకర్థమౌతుంది...? అనుభవించేవాళ్ళకు గానీ అర్థం కాదు ఈ బాధ!'' నొక్కి నొక్కి అంది.

''పద్మా! ఏమిటో సూటిగా చెప్పు! నాలో అసమర్థత నీకేం కన్పించింది...అసలీ అసమర్థాల, సమర్థాల విషయం ఎందుకు వచ్చింది...?'' కాస్త కరకుగానే అంది.

పద్మ బెదరలేదు...ఆగలేదు...

''కాకపోతే పెద్ద సమర్థులా? బోడి గుమాస్తా ఉద్యోగం పెట్టుకొని పెద్ద ఆఫీసర్లా ఫీలైపోతున్నారు!'' తొణక్కుండా అనేసింది.

సూర్యం ఏమీ మాట్లాడలేకపోయాడు. ఆ మాట సూటిగా అతని మనసుకు గుచ్చు



కుంది. ఒక నిముషానికి గానీ తేరుకోలేక పోయాడు.

తేరుకొని పద్మ వైపు సూటిగా చూసాడు. పద్మ గిరుక్కున ముఖంతిప్పేసుకుంది.

''పద్మా! అదా నాలో ఉన్న అసమర్థత. నేనే విప్పుడూ గుర్తించని విషయాన్ని నువ్వు బాగా గుర్తించావే! ఔను నేను గుమాస్తానే! ఆ ఉద్యోగమే నా పాలిట వరమనుకొని పొంగి పోతున్న అసమర్థుణ్ని కానీ పద్మా! పెళ్లికి ముందు నాది పెద్ద ఆఫీసరుద్యోగం అని నీతో చెప్పలేదే... అయినా ఇప్పుడు నీకేం లోటు వచ్చిందని అలా అంటున్నావు...?'' అన్నాడు సూర్యం.

'అబ్బో! లోటేమీ రాలేదట...ఎవరైనా వస్తే కూర్చోడానికి నాలుక్కుర్చీలు, ఓ సోఫా, ఫ్యాను, రేడియో అసలిలాంటి కనీసపు వస్తువులైనా ఉన్నాయా? మీ వల్లగా నేను అవమాన పడాల్సొచ్చింది...!'' అంది కసిగా...

''ఏమిటి పద్మా, నిన్నెవరు అవమాన పర్చారు? చెప్పు!''

''ఇంకెవరు...? మీ లాంటి గుమాస్తాలు వంద మంది ఎవరి కింద్నైతే పనిచేస్తారో ఆతని సతీమణి రేఖ! ఎదురింటి పెద్దమేడావిడ'' అంది దెప్పిపొడుపుగా...

ఆ మాటకు సూర్యం మనసు చివుక్కు మంది... కానీ ఆశ్చర్యంతో...'' ఎవరు...? ఎదురింటి మేడవాళ్ళా?'' అని అడిగాడు...

ఔనన్నట్టు తలూపింది పద్మ...

ఆశల అంతస్తులు

సూర్యం గట్టిగా నవ్వాడు పద్మ వైపు చూస్తూ...

సూర్యం ఎందుకు నవ్వుతున్నాడో తెలియక తికమక పడింది పద్మ...

సూర్యం నవ్వాపుకొని...'' పద్మా! ఆయన నిజంగా పోరులో ఆఫీసరు కాదు పద్మా! నాలాంటి గుమాస్తాయే! కాకపోతే తాతలు, తండ్రులు గడించిన ఆస్తి ఉంది కాబట్టి అంత దర్జాగా ఉంటున్నారు...పద్మా నీకు తెలియక ఆవిడ చెప్పిన మాటలు నమ్మేసావ్!''

ఆ మాటకు పద్మ ఆశ్చర్యంగా చూసింది సూర్యం వైపు...

'పద్మా! మనకు ఆస్తి లేదనేగా నీబాధ... ఉండు పద్మా నెమ్మది నెమ్మదిగా అన్నీ అమర్చుకోవచ్చు... ఆస్తి గడించుకోవచ్చు... అయినా మనుషుల్ని కలిపేది ధనం కాదు... మంచి మనసు... ఉన్నదాంట్లోనే సర్దుకొని గడపడంలో ఉన్న తృప్తి మరి దేనిలోనూ లేదు పద్మా!... నువ్వువాళ్ళింటికెళ్ళానా పద్మా!'' అనడిగాడు సూర్యం...

ఔనన్నట్టు తలూపింది...

''ఎందుకెళ్ళావ్ పద్మా! అలాంటి డబ్బు మనుష్యుల దగ్గరకెందుకెళ్ళావ్? డబ్బును చూసి వాళ్ళ కళ్ళు నెత్తికెక్కాయి... ఆ కళ్ళకు నైతిక విలువలు కన్పించడం లేదు... ఒక నిజం చెప్పమంటావా? వాళ్ళు డబ్బును చూసి మనుష్యులకు విలువనిస్తారు... మనం ఉన్నదాంట్లో ఆకలి లేకుండా దర్జాగా, గుట్టుగా సంసారాన్ని ఈదుస్తున్నాం... మరి వాళ్ళు? ఎదుటి వాళ్ళకు తమ దర్జాల్ని చూపించి, వాళ్ళను అవమానపరచి తృప్తి పడుతుంటారు... నువ్వు నీ కంటే పైవాళ్ళను చూస్తున్నావ్ పద్మా! పై వాళ్ళకు ప్రేమాభిమానాలు, ఆత్మాభిమానాలు ఉండవు వీళ్ళు ఒకర్ని ప్రేమించరు. డబ్బుకోసం ఆత్మాభిమానాన్ని చంపుకుంటారు వాళ్ళ దగ్గరకు చేరుదాం అంటున్నావా పద్మా! చేరుదాం, సరే, అది ఏమంత కష్టం కాదు. కానీ, ఆడ్డమాలిన గడ్డి కరవాలి కొంతమంది కింద లొసుగుగా తిరగాలి. ఆత్మాభిమానాన్ని హత్య చేసేయాలి.

ఆత్మాభిమానం లేని మనిషి మనిషికాదు పద్మా! ఆత్మాభిమానం సూర్యకాంతి లాంటిది చంద్రుని వెన్నెల లాంటిది. అది వేడిగా వుంటుంది గానీ భరిస్తే అది వెన్నెలంత చల్లగా, హాయిగా వుంటుంది సూర్యునికి ఆ వేడి, చంద్రునికి ఆ చల్లని వెన్నెల లేకపోతే సూర్యుడు సూర్యుడూ కాదు, చంద్రుడు చంద్రుడూ కాదు అలాగే ఆత్మాభిమానం లేకపోతే ఎవరూ మనిషనిపించుకోరు. నీకన్నా పైవాళ్ళను కాదు పద్మా, క్రింది వాళ్ళను చూడు! వాళ్ళకున్న ఆదరాభిమానాలు, నిష్కల్మషమైన మనస్సూ ఎవరకూ ఉండవు. ఉదాహరణకు మన పని మనిషి సుబ్బమ్మను చూడు, దాని మొగుడు ఓ ప్రైవేటు ఆఫీసులో ప్యూను. నూటయాభై రూపాయలు జీతం. వాడు తెచ్చిన జీతం చాలకే గదా, అది మన్నాటి వాళ్ళిళ్ళలో అంట్లు తోముతోంది. కానీ అది మొగుడ్ని ఎంత ప్రేమగా చూస్తోంది...?''

ఒకరోజు సూర్యం, పద్మ పిక్చరుకు వెళ్తుంటే సుబ్బమ్మ ఎదురైంది. ఎంతో 'ఇది'గా ''రండమ్మా, మా యిల్లు యిక్కడే. మా యింటాడు కూడా యింటి పట్టునే ఉన్నాడు... మా యిల్లు సూద్దురుగాని...'' అంటూ ఎంతో అభిమానంతో పిలిచింది. పద్మకు ఇష్టం లేకపోయినా సూర్యం బలవంతంమీద వెళ్లింది.

రాజుగారు తమ ఇంటికి వస్తే భటుడు ఎంత ఇదైపోతాడో అంతలా పొంగిపోయారు సుబ్బమ్మ, ఆమె మొగుడు.



ఆ 'ఇది' డబ్బువ్న వాళ్ళల్లో వుండదని అప్పుడు సూర్యానికే తెలుసు.

గబగబా మలకమంచం వేసింది దానిమీద పెట్టెలోంచి తీసిన క్రొత్త దుప్పటిపరచింది పండుగరోజు నాటి సంతోషంతో.

"కూర్చోండి బాబూ! మా కింతకంటే నేదు" అని చెప్పి పద్మను, సూర్యాన్నికూర్చో బెట్టింది.

ఆ మాటల్లో సిగ్గు లేకపోగా ఆత్మగౌరవం, అభిమానం, ప్రేమ కన్పించాయి...

గబ గబా హోటలుకువెళ్ళి 'టీ' తెచ్చింది. ఆ టీ బాగాలేదు. కానీ సుబ్బమ్మ అభిమానం దగ్గర అది చాలా రుచిగా అన్పించింది సూర్యానికి.

అదంతా గుర్తుకొచ్చింది సూర్యం మాటలతో పద్మకు.

రేఖ, సుబ్బమ్మ ఇద్దరూ పద్మ కళ్ళ ముందు విలిచారు. ఇద్దరి మాట తీరు, అభిమానం ... కన్పించాయి... ఆమెలో ఏదో తెరలు తొలగినట్టయ్యింది.

ఇపుడు పద్మకు సుబ్బమ్మ అనురాగం ఎంతో ఆనందాన్నిచ్చింది. సుబ్బమ్మ 'టీ' నోరూరిస్తోంది.

పద్మకు గాఢ సుషుప్తిలోంచి తేరుకున్నట్టయ్యింది.

"నన్ను క్షమించండీ!" అంటూ ప్రేమగా, మొట్టమొదటిసారిగా సూర్యం కౌగిట్లో ఒరిగిపోయింది పద్మ.

"తప్పు పద్మా! ఆలుమగల మధ్య ఆనందానుభూతులే గానీ క్షమాపణలుండ గూడదు."అని వారించాడు, పద్మను ప్రేమగా నిమురుతూ.

పద్మ అల్లిన గాలిలోని 'ఆశల అంతస్తులు' కూలిపోయాయి. ఇప్పుడు ఆమె మనసు ప్రశాంతంగా ఉంది ... వర్తమానం స్వర్గ సీమలా కన్పించింది.

భామడు నవ్వుతూ పడమట కాంతల ఒడిలో వాలిపోయాడు.

లైసెన్సు అవసరములేదు

దృఢమైన లోహముతో, ఆధునిక పద్ధతితో ఎగుమతి నాణ్యతగల 6 షాట్సు ఆటోమేటిక్ పిస్టల్ దీనిలో వెలువడు మిమిట్లు గొల్పే మంట పిడుగుపాటు చప్పుడు కలుగును. అపాయమునుండి, దొంగలు మరియు క్రూర మృగముల బారినుంచి మిమ్ములను రక్షించును. ఒకటి వెంటవెంటనే ఒకటి వరుసగా 6 షాట్లు ప్రేల్చవచ్చును.

ధర రు. 66-50 మాత్రము. లెదర్ కేసు మరియు 100 బుల్లెట్సు ఉచితము. అదనపు 100 బుల్లెట్సు ఖరీదు రు. 5/-. పోస్టేజి రు. 8-50 అదనము.

VENUS SALES (8),
Mahavir Gang, ALIGARH.

విజయ
వాషింగ్ మెషీన్

ప్రత్యేకతలు :
1. భారత దేశంలో ప్రప్రథమంగా స్టెయిన్‌లెస్ స్టీల్ టాంకుతో తయారు చేయబడినది !
2. ఆటోమేటిక్ కంట్రోలుతో వేడినీటి సదుపాయము (Geyzer)
3. డ్రైయిన్ వాల్వ్ ఏర్పాటు.
4. క్షణాలలో వేడి నీరు పొందే సదుపాయముకూడ కలదు. (Instant Facility)
5. ఎలాంటి షరతు లేని ఒక సం॥ గ్యారంటీ.

అథరైజ్‌డ్ డీలర్లు :

1. శ్రీ లక్ష్మి ఏజన్సీస్, పోర్టుగేటు, రాజమండ్రి. ఫోన్ నెం. 3963.
2. సూర్య రిఫ్రిజేషన్ సర్వీస్, మహిళాసూపర్‌బజార్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ఫోన్ నెం. 4793.
3. ఎస్. ఐ. ఆర్. & కో., రాబర్ట్సన్‌పేట, మచిలీపట్టణం.

సంప్రదించండి : డిస్ట్రిబ్యూటర్లు మరియు స్టాకిస్టులు :

సోలార్ ఎంటర్ ప్రైజెస్,

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, ప్రకాశంరోడ్,
గవర్నరుపేట, విజయవాడ-2. P.P. 74353.